సమాజ అభివృద్ధిలో కీలకంగా ఉండాలి

మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను కలిసిన కమ్మ సంఘ నాయకులు

ఖమ్మం, ఫిబ్రవరి 15: సమాజాభివృద్ధిలో కమ్మ మహాజన సంఘం కీలకంగా ఉండాలని రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం కమిటీ సభ్యులు ఆయనను శనివారం ఖమ్మంలో కలిశారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ.. ఐక్యంగా ఉంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సంఘ బాధ్యులు కొల్లు రఘు సత్యనారాయణ, చావా రాము, కర్ణాటి రమాదేవి, వజ్జా శ్రీనివాసరావు, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నంబూరి ప్రసాద్, పోతినేని భూమేశ్వర్‌రావు, తుమ్మలపల్లి నాగేశ్వరావు, తాళ్లూరి మురళీకృష్ణ, బండి రవికుమార్, వల్లభనేని రామారావు, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, జశ్వంత్, చీకటి వెంకట అప్పారావు పాల్గొన్నారు.

కేసీఆర్ జన్మదిన వేడుకలకు తరలిరావాలి

వైరాటౌన్, ఫిబ్రవరి 15: ఏన్కూరులో సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామని, జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మండలంలోని నాచారంలో వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఉదయం 9.30 గంటలకు ప్రత్యేక పూజలు, మొక్కలు నాటే కార్యక్రమం, ఏన్కూరులో ఉదయం 10గంటలకు మసీదులో, 11 గంటలకు ఏన్కూరు చర్చిలో ప్రార్థనలు, 12 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉదయం 9గంటలకు ఏన్కూరుకు చేరుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థులకు 'గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్'పై అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సీడీపీవో కనకదుర్గ

వేంసూరు, ఫిబ్రవరి 15: మండలంలోని బీరాపల్లి సెక్టార్ పరిధిలోని కల్లూరుగూడెం, కుంచపర్తి జడ్పీహెచ్ఎస్, కల్లూరుగూడెం ఎంపీఎస్ పాఠశాలలో ఐసీడీఎస్ సత్తుపల్లి ప్రాజెక్టు సీడీపీవో కనకదుర్గ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలుఅంశాలపై శనివారం అవగాహన కల్పించారు. గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, చైల్డ్ హెల్ప్‌లైన్, బాల్య వివాహాల నిర్మూలన, మాదక ద్రవ్యాలు, సెల్‌ఫోన్‌వాడకం, లైంగిక వేధింపులు, అత్యాచారాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ భవానీ, హెచ్ఎం పుల్లారావు, షేక్ లాల్‌మొహ్మద్, ఉపాధ్యాయులు రమేశ్, ప్రసాద్, వెంకటేశ్వరావు, ఏఎన్ఎం, ఆశ, సోషల్ వర్కర్ హరిప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, వీరవెంకమ్మ, రత్నకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

మాట్లాడుతున్న హెచ్ఎం సయ్యద్ సమద్

సత్తుపల్లి, ఫిబ్రవరి15: పదోతరగతి విద్యార్థులకు వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని హెచ్ఎం సమద్ సూచించారు. శనివారం మండలంలోని కిష్టారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో హెచ్ఎం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల విద్యార్థులకు స్పెషల్ టెస్టులు నిర్వహించామని, దానిలో గ్రేడ్‌వైస్‌గా విభజించామన్నారు. రానున్న రోజుల్లో పదోతరగతి పరీక్షల నిమిత్తం తల్లిదండ్రులు శ్రద్ధ వహించిపిల్లలను తెల్లవారుజామున 5:00 గంటల లేపి రాత్రి 10:30 గంటల వరకు చదివించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. వారు చదివేటప్పుడు ఏం చేస్తున్నారో గమనించాలన్నారు. వారి ఆరోగ్యాన్ని కాపాడాలని, పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆదివారం పెట్టే స్పెషల్ క్లాసులకు మిస్ కాకుడా చూడాలని తెలిపారు. సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీనారాయణ జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్‌డే

అతిథులను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి15: సత్తుపల్లి శ్రీనారాయణ జూనియర్ కళాశాల ఫేర్‌వెల్‌డే వేడుకలను శనివారం టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీఐఈవో రవిబాబు మాట్లాడారు. ఈనాటి విద్యా విధానంలో అనేక మార్పులు రావాలని, మార్కులతో పాటు, విద్యార్థులకు మంచి సంస్కారం, చక్కటి నైతిక విలువలతో కూడిన విద్య అవసరమని అన్నారు. విద్యార్థులపైన ఈనాడు అనేక ఒత్తిడిలు ఏర్పడుతున్నాయన్నారు. జడ్జిలు మాట్లాడుతూ పిల్లలు ఒక విద్యలోనే కాకుండా అన్ని విషయాల్లో చక్కటి మెలుకువలు సంపాదించాలని, న్యాయపరమైన విధానాలతో మా సహకారం ఉంటుందన్నారు. అనంతరం స్టేట్ ఫస్ట్, సెకండ్ వచ్చిన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో న్యాయమూర్తి మారగాని శ్రీనివాసరావు, సీనియర్ జడ్జి ఖాసీం, కళాశాల డైరెక్టర్ వనమారెడ్డి మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజా కృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, ఇన్‌చార్జి నవకుమార్, మోహన్‌రావు, నాగరాజు, పుల్లారావు, నరేందర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ధైర్యమే బాలికలకు కొండంత అండ

బాలికలకు అవగాహన కల్పిస్తున్న సమీరా

కూసుమంచి, ఫిబ్రవరి 15: సమాజంలో జరుగుతున్న విషయాలను బాలికలు తెలుసుకోవాలని, ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలని, ధైర్యంగా ఉంటేనే కొండంత అండగా ఉంటుందని చిల్డ్రన్స్ డిపార్ట్‌మెంట్ కో-ఆర్డినేటర్ సమీరా అన్నారు. శనివారం కూసుమంచిలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో స్పెషలాఫీసర్ శివారపు అజితకుమారి అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఎలాంటి ప్రదేశాల్లో టచ్ చేయరాదు,ఎలా ఉండాలి, నలుగురిలోకి వెళ్లే సమాయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అత్యవసర సమయాల్లో చేయాల్సిన పనుల గురించి వివరించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి కాల్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది నాగేందర్, కళాశాల, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

దేశంలోనే గర్వించదగ్గ గొప్ప వ్యక్తి సేవాలాల్

బోనకల్లు: సంత్‌సేవాలాల్‌కు నివాళి అర్పిస్తున్న అధికారులు, గిరిజనులు, పెనుబల్లి: వేడుకల్లో అధికారులు, నాయకులు, వేంసూరులో..

బోనకల్లు, ఫిబ్రవరి15: సంత్ సేవాలాల్ జయంతిని మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పున్నం చందర్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం ఆయన ఎంతో కృషి చేశారని, దేశంలోనే గర్వించదగ్గ గొప్ప వ్యక్తిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ, పిచ్చేశ్వరనాయక్, పంతునాయక్, ఎంఈవో పుల్లయ్య, ఆర్ఐ గుగులోత్ లక్ష్మణ్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.

కారేపల్లిలో..

కారేపల్లి, ఫిబ్రవరి 15: బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శనివారం మండలంలో జరుపుకున్నారు. బంజారా గిరిజన నాయకులు సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బంజారా నాయకులు మాలోత్ హెమ్లు నాయక్, బీ. సుబ్బారావు, హీరాలాల్, బానోత్ బాలునాయక్, కేలోత్ రాములు నాయక్, జర్పుల కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

మధిరలో..

మధిర, ఫిబ్రవరి 15: బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను మధిర బంజారాకాలనీలో నిర్వహించారు. తండా పూజారీ బాబ్లానాయక్, బాణావత్ రమణానాయక్, ధీరావత్ మాధవి, కోటియానాయక్, శ్రీను, బానోత్ కృష్ణ, రంగా హనుమంతరావు, అద్దంకి రవికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, డాక్టర్ మల్లికార్జునరావు, సంపత్ పాల్గొన్నారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి, ఫిబ్రవరి 15: మండలంలోని గంగదేవిపాడు గ్రామంలో సంత్‌సేవాలాల్ చిత్రపటానికి అధికారులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో

ముదిగొండ: నివాళి అర్పిస్తున్న తహసీల్దార్, ఎస్సై

ఆర్డీవో రాజేందర్, డీఎంహెచ్‌వో మాలతి, కల్లూరు, పెనుబల్లి ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్‌చైర్మన్ కోటేశ్వరరావు, జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, సంత్ శ్రీసేవాలాల్ బంజారా పెనుబల్లి మండలం, గంగదేవిపాడు గ్రామసంఘం, వీఎం.బంజర సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేలకొండపల్లిలో..

కూసుమంచి (నేలకొంపల్లి), ఫిబ్రవరి 15: నేలకొండపల్లి మండలంలోని శంకరగిరితండాలో సంతూ సేవాలాల్ జయంతిని శనివారం గిరిజన నాయకులు నిర్వహించారు. అనంతరం భోగ్ బండార్‌లో పాల్గొని ఆడిపాడారు. కార్యక్రమంలో కుల పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వేంసూరులో..

వేంసూరు, ఫిబ్రవరి 15: మండలంలోని చౌడవరం

జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్లు

తండాలో బంజారా సంఘం ఆధ్వర్యంలోసంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను శనివారం నిర్వహించారు. తొలుత సేవాలాల్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్, బంజారా నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, సంత్ శ్రీసేవాలాల్ బంజారాసంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండలో..

ముదిగొండ, ఫిబ్రవరి 15: సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని శనివారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీత ఎల్జెబిత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎస్సై అనంతరాములు, డీటీ ఉసికల ఉపేందర్, ఆర్ఐ వహీద తదితరులు పాల్గొన్నారు.

'సేవాలాల్ మార్గం అనుసరణీయం'

ఖమ్మం అర్బన్/ రఘునాథపాలెం, ఫిబ్రవరి 15: బంజారాల దైవం సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ మార్గం సమాజంలోని ప్రతి ఒక్కరికీ అనుసరణీయమైనదని, ఆచరణీయమైనదని ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ జాకీరుల్లా అన్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాలలో శనివారం నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. వీరన్న, ధనమూర్తి, సునంద, రఘునందన్, తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఖమ్మం పాండురంగాపురంలోనూ సేవాలాల్ జయంతి వేడుకలను గిరిజనులు వైభవంగా నిర్వహించారు. కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దండా జ్యోతిరెడ్డి, పల్లెబోయిన చంద్రం భారతి, దుద్దుకూరి వెంకటేశ్వరరావు, వాంకుడోతు సైదులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

సీబీఎస్ఈ టెన్త్ పరీక్షలు ప్రారంభం

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 15: సీబీఎస్ఈ టెన్త్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. జిల్లాలోని సీబీఎస్ఈ పాఠశాలలో టెన్త్ చదువుతున్న విద్యార్థులకు జంబ్లింగ్ విధానంలో కేంద్రాలు కేటాయించారు. తొలిరోజు ఇంగ్లిష్ పరీక్ష జరిగింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకూ పరీక్ష నిర్వహించారు. విద్యార్థులు గంట ముందే కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు జరుగుతున్న తీరును సీబీఎస్ఈ బోర్డు అధికారులు పర్యవేక్షించారు. మార్చి 10 వరకు ఈ పరీక్షలు జరుగనున్నాయి.

రేషన్‌బియ్యం తరలిస్తున్న మినీవ్యాన్లు పట్టివేత

పెనుబల్లి, ఫిబ్రవరి 15: మండలంలోని వీఎం. బంజరలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న రెండు మినీవ్యాన్లను పోలీసులు శనివారం పట్టుకున్నారు. మండలంలోని రేషన్‌బియ్యం సేకరించి వీఎం.బంజర రింగ్‌సెంటర్ మీదుగా ఏపీకి 50 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని మినీవ్యాన్లలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వాహనాలను సీజ్ చేసి సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇసుక అక్రమ నిల్వలపై తహసీల్దార్‌కు ఫిర్యాదు

మధిర, ఫిబ్రవరి 15: మండలంలోని మహాదేవపురం గ్రామంలో అనుమతులు లేకుండా ఓ చోట ఇసుక నిల్వ చేసి ఉండడాన్ని స్థానికులు తహసీల్దార్ రాంబాబుకు శనివారం ఫిర్యాదు చేశారు. మధిర మున్నేరు నుంచి రాత్రి వేళల్లో అనుమతులు లేకుండా అక్రమంగా మున్నేరులో ఇసుకను జేసీపీలతో త్రవ్వి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా రవాణా చేసి డంప్ చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు.

18న ఖమ్మంలో మిర్చి రైతుల మహా ధర్నా

వైరాటౌన్, ఫిబ్రవరి15: మిర్చి క్వింటాకు రూ.25వేలు ధర నిర్ణయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల18న ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద జరిగే రైతుల మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు కోరారు. శనివారం మండలంలోని గొల్లెనపాడు, గొల్లపూడి, అష్ణగుర్తి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైరా సొసైటీ వైస్ చైర్మన్ కొణిదెన కోటేశ్వరరావు, సీఐటీయూ నాయకులు తోట నాగేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం నాయకులు నల్లమోతు వెంకటనారాయణ, అమరనేని వెంకటేశ్వరరావు, ఆళ్ల శ్రీనివాస్, ఆళ్ల సురేశ్, ప్రతాపనేని రమేశ్, వెంపటి వెంకటేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, రాజబాబు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ మనోజ్‌పై వారెంట్ జారీ

అదుపులోకి తీసుకొని హెడ్‌క్వార్టర్స్‌లో అప్పగింత

వివరాలు వెల్లడించిన వైరా ఏసీపీ రెహమాన్

మధిర/వైరాటౌన్, ఫిబ్రవరి 15 : విధులకు హాజరుకాకుండా తప్పించుకొని తిరుగుతున్న ఆర్మీ జవాన్ బూదాల మనోజ్‌ను పట్టుకునేందుకు ఆర్మీ అధికారులు డిజెక్టర్ వారెంట్ జారీ చేశారు. ఈ క్రమంలో ఈ నెల 14న మనోజ్‌ను అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌లోని ఆర్మీ హెడ్ క్వార్టర్స్‌లో అప్పగించినట్లు వైరా ఏసీపీ రెహమాన్ శనివారం తెలిపారు. గతంలో కూడా విధులకు వెళ్లకుండా తప్పించుకొని తిరుగుతున్న నేపథ్యంలో ఆర్మీ అధికారులకు అప్పగించినప్పటికీ పారిపోయి వచ్చాడని తెలిపారు. అంతేకాక ఓ యువతిని లైంగికంగా వేధించిన కేసుతో పాటు భార్యను వేధింపులకు గురిచేసిన పలు క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని ఏసీపీ పేర్కొన్నారు. కాగా.. నాగులవంచ పెట్రోల్ బంక్ వద్ద జరిగిన దాడి కేసులో నిందితుడిగా విచారణ నిమిత్తం చింతకాని పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన మనోజ్‌పై పలువురు స్టేషన్ ఆవరణలోనే దాడి చేశారని, మనోజ్ ఫిర్యాదు మేరకు ఇద్దరు నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా విచారణ కొనసాగుతున్నా మనోజ్ ఉద్దేశపూర్వకంగా సామాజిక మాధ్యమాల్లో పోలీసులపై అసత్య ఆరోపణలు చేస్తూ మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించడం సరికాదన్నారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఏసీపీ హెచ్చరించారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా క్రీడాకారిణులు

సిలివేరు పూజిత

కొండా భవానీ

ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 15: ఈ నెల 15 నుంచి 18 వరకు హర్యానాలో జరుగనున్న 71వ మహిళల జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు హాజరుకానున్న తెలంగాణ కబడ్డీ మహిళా జట్టులో ఖమ్మం జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారిణులకు స్థానం లభించింది. ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేట నివాసి అయిన సిలివేరు పూజిత ఎంఎస్‌సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ కబడ్డీ పట్ల పట్టు వదలకుండా సాధన చేసి కాకతీయ యూనివర్సిటీ తరపున మూడు దఫాలు ఆడింది. దీంతోపాటు 67వ సీనియర్ స్టేట్‌మీట్‌లో మూడో స్థానం, 71వ స్టేట్‌మీట్‌లో మూడో స్థానం సాధించింది. ఇప్పుడు 71వ జాతీయ మహిళల కబడ్డీ పోటీలకు తెలంగాణ జట్టుకు ఆడేందుకు అవకాశం దక్కించుకోవడం విశేషం. అదేవిధంగా కూసుమంచి మండలం పోచారం గ్రామానికి చెందిన కొండా భవానీ కాకతీయ యూనివర్సిటీ స్థాయి కబడ్డీ పోటీల్లో మూడు దఫాలు, ఉస్మానియా యూనివర్సిటీలో ఒకదఫా, తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరపున మూడు దఫాలు పాల్గొని మూడో స్థానంలో నిలిచింది. సబ్ జూనియర్ నేషనల్స్, జూనియర్ నేషనల్స్, 70వ సీనియర్ నేషనల్ టోర్నీలో పాల్గొని సత్తా చాటింది. తాజాగా 71వ సీనియర్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనబోతున్నది. వీరిద్దరూ శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అక్కడి నుంచి తెలంగాణ జట్టుతో కలిసి ప్రత్యేక వాహనంలో హర్యానకు చేరుకుంటారు. కాగా, జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో అవకాశం దక్కిన ఇద్దరు క్రీడాకారిణులను ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుంబూరు దయాకర్‌రెడ్డి, కటికల క్రిస్టోఫర్‌బాబు, డీవైఎస్‌వో తుంబూరు సునీల్‌రెడ్డి, డీఈవో సోమశేఖర శర్మ, కోచ్ శివజ్యోతి ప్రత్యేకంగా అభినందించారు.

మొక్కజొన్న పైర్లను పరిశీలించిన వ్యవసాయ అధికారి

మొక్కజొన్న పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

బోనకల్లు, ఫిబ్రవరి 15: మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో సాగునీటి ఎద్దడికి గురవుతున్న మొక్కజొన్న పైర్లను వ్యవసాయ జిల్లా అధికారి ధనసరి పుల్లయ్య శనివారం పరిశీలించి రైతులతో ప్రస్తుత పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం సాగర్‌కెనాల్ కింద మొక్కజొన్న పైర్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలస్యంగా సాగు చేసిన మొక్కజొన్న పంటకు త్వరగా నీరు విడుదల చేసినట్లయితే పంటలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. వారబంది విధానంలో నీటిని విడుదల చేస్తూ ఒకటి లేదా రెండు రోజుల్లో అదనంగా నీరు ఇవ్వాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మూడు, నాలుగు రోజుల్లో నీటిని విడుదల చేస్తారని, ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మధిర సహాయ సంచాలకులు స్వర్ణ విజయచంద్ర, వ్యవసాయాధికారి పసునూరి వినయ్‌కుమార్, విస్తరణ అధికారి బంధం రజిత, ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు, షేక్ దస్తగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన మైనార్టీ గురుకుల విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ జితేశ్‌షాహిల్, అధ్యాపకులు

కొణిజర్ల, ఫిబ్రవరి15: ఇటీవల విడుదలైన జేఈఈ ఫలితాల్లో ఖమ్మం మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.జితేశ్‌షాహిల్ తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను అభినందించారు. ముమ్ముందు రానున్న పరీక్షల్లో మంచి మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాధిక, త్రివేణి, ప్రభాకర్, పీడీ రవికుమార్, పీఈటీలు సాయి తదితరులు పాల్గొన్నారు.

మధిర జూనియర్ సివిల్ జడ్జిగా శాంతిలత

శాంతిలతను సత్కరిస్తున్న న్యాయవాదులు

మధిర, ఫిబ్రవరి 15: మధిర జూనియర్ సివిల్ జడ్జిగా శాంతిలత శనివారం బాధ్యతలు చేపట్టారు. మధిర జూనియర్ సివిల్ జడ్జి టీ.కార్తీక్‌రెడ్డి శిక్షణ నిమిత్తం వెళ్తున్న సందర్భంగా ఖమ్మం ఎక్సైజ్ విభాగం జడ్జిగా ఉన్న శాంతిలత బాధ్యతలు స్వీకరించారు. న్యాయవాదులు ఆమెకు శాలువా కప్పి సన్మానించారు.

వెరబీ ల్యాబ్‌కు శ్రీచైతన్య విద్యార్థుల ఎంపిక

విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 15: మండలంలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రూ. 4లక్షల వార్షిక వేతనంతో కళాశాలలో జరిగిన ప్లేస్‌మెంట్‌లో వెరబీ ల్యాబ్‌కు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డాక్టర్ మరళీకృష్ణ తెలిపారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య, సాయిగీతక, వెరబీ ల్యాబ్ హెచ్ ఆర్ రాకేశ్ అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డీన్ సుదర్శన్, రాజేశ్, వైశాలి, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'నేడు ఇస్లామిక్ బహిరంగ సభ'

మాట్లాడుతున్న ముఫ్తీ మహ్మద్ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ

ఖమ్మం, ఫిబ్రవరి 15: ఇదారా తాలీముల్ ఇస్లాం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు ఖమ్మంలోని గొల్లగూడెం మదర్సాలో ఇస్లామిక్ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు మదర్సా కరస్పాండెంట్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ శనివారం తెలిపారు. ట్రస్ట్ 8 వార్షికోత్సవ సందర్భంగా జరిగే ఈ సభకు ప్రముఖ ఇస్లాం ఆధ్యాత్మికవేత్త మహ్మద్ అబ్దుల్ ఖవీ హాజరై ప్రధాన ఉపన్యాసం చేస్తారని అన్నారు. ఆయన తోపాటు తెలుగు ఆధ్యాత్మిక ప్రసంగ కర్త ముఫ్తీ సులేమాన్ అజ్మల్, మౌలానా సయిద్ అహ్మద్ ఖాస్మీ, మౌలానా ముఫ్తీ మహ్మద్ జలాలుద్దీన్ తదితరులు కూడా ప్రసంగించనున్నట్లు వివరించారు.

67 పోలింగ్‌స్టేషన్ల జాబితా ప్రదర్శన

బోనకల్లు, ఫిబ్రవరి 15: మండలంలోని 13 మండల ప్రాదేశిక నియోజకవర్గంలోని 67 పోలింగ్‌స్టేషన్లకు సంబంధించిన వివరాలను ఎంపీడీవో శనివారం విడుదల చేశారు. మండల పరిషత్ కార్యాలయంతో పాటు, 23 గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులపై పోలింగ్‌స్టేషన్ వివరాలను నోటీసు బోర